630) శంకరాభరణం

****************************************************************************************************



****************************************************************************************************

ప|| కలిగినమీదా గడమేలా | పలులంపటముల బడుటేగాక ||

చ|| దురిత మణగె నిటు తుదకెక్కె సుఖము | హరి యొక్కడె గతియన్నపుడే |
పొరి నిక జేసేటిపుణ్యములెల్లా | వరుసతోడ నెవ్వరికో కాని ||

చ|| సార మెరిగె తనజన్మము గెలిచెను | శ్రీరమణుని దలచినయపుడే |
సైరణతో నిక జదివేటిచదువు | మేరమీద నేమిటికో కాని ||

చ|| శ్రీవేంకటపతి చిత్తాన నిలిచెను | కావించి గురుని గన్నపుడే |
భావించి యితరప్రార్థన లన్నియు | యీవలావలను యెందుకో కాని ||